PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 06-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 95 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

- ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.
- దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

పేజి 2లో

## ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

- ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి.

పేజి 2లో ▶

## 'అదనపు సిబ్బందిని తీసుకోండి'..
### బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ 'సుప్రీం' సూచన

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.
- పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి.

పేజి 2లో ▶

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు



### ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్‌బస్ తీసుకొస్తా: రేవంత్‌రెడ్డి

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి

## రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన



## దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ:
### మంత్రి కొల్లు రవీంద్ర



2లో

- జగన్‌పై విమర్శలు: మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దుష్ప్రచారం చేయడం వై.ఎస్. జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని, ఆయన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని విమర్శించారు.
- విషం చిమ్మే ప్రయత్నం: రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే, జగన్ విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
- నిందితుల సమర్థన: నకిలీ మద్యం కేసు నిందితుడు జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసు నిందితుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

## రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?



2లో

## ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా




హైదరాబాద్: ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ పిటిషన్లపై కౌంటర్ దాఖలుచేసిన అతని తరపు న్యాయవాదులు నాంపల్లి కోర్టులో వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక కేసులో రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 8 రోజుల పాటు విచారించారని కోర్టుకు తెలిపారు.

పేజి 2లో ▶

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి
### : వెంకయ్య నాయుడు



2లో

- తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు: ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా, తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరగా, వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది రామోజీరావుకు ఘన నివాళి

## 77 డీడీవో ఆఫీసులు ప్రారంభం

### ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధి శాఖ పని: పవన్



### 10 వేల మందికి పదోన్నతులు పంచాయతీరాజ్ పటిష్ఠానికి ఐటీ వింగ్ - పవన్ కల్యాణ్

చిత్తూరు: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

“77 డీడీవో ఆఫీసులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రజలకు సేవలందించడానికి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇవి ఉపయోగపడతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు అందించాం. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం”అని పవన్ అన్నారు.

2లో

## 5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం:

- పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.
- పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న క్రమంలో, కేటీఆర్ జీడిమెట్ల పారిశ్రామికవాడలో హమాలీలతో మాట్లాడారు.
- ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.
- పోరాటం, డిమాండ్: రూ. 5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఈ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతామని, ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి.

పేజి 2లో ▶



# సంపాదకీయం

## ఆఖరి అంకంలో సాయుధ పోరాటం

హిడ్మా ఎన్‌కౌంటర్, పెద్ద ఎత్తున మావోయిస్టుల అరెస్టులు, లొంగుబాట్లతో పీపుల్స్‌వార్/ మావోయిస్టు పంథా ముగింపు దశకి వచ్చింది. చరిత్ర పునరావృతమైనట్లయింది. 1968లో విజయవాడలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, కొల్లా వెంకయ్య తదితరుల నాయకత్వంలో వెలసిన ఏపీసీసీసీఆర్ ద్వారా సాయుధ పోరాట పంథాకు జరిగిన అంకురార్పణ శ్రీకాకుళం, వరంగల్, జగిత్యాల, ఇంద్రవెల్లి మీదుగా దేశమంతా పాకింది. ఈ క్రమంలో సీపీ గ్రూప్, పీపుల్స్‌వార్, లిన్‌పియావో/ రెడ్‌ఫ్లాగ్ (రవూఫ్), పైలా గ్రూప్, జీవీ గ్రూప్, ఫణిబాగ్చి వర్గం, కేఆర్ గ్రూప్, జనశక్తి, చలమన్న గ్రూప్, ఆర్‌వోసీ%-% అలా చీలికలు పీలికలవుతూ ఝార?ండ్ అడవుల్లోని ఎంసీసీతో కలిసిపోయింది. ఒక సమయంలో నేపాల్‌లోని ప్రచండ వర్గం నుంచి శ్రీలంకలోని ఎల్‌టీటీఈ వరకు సంబంధాలు పెట్టుకుని రెడ్ కారిడార్ ఏర్పరిచింది.

ఏదో ఒక నాటికి దుర్భేద్య స్థావరాలు అవసరమవుతాయనే కొండపల్లి సీతారామయ్య దూరాలోచన మేరకు వింధ్యారణ్యాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో వైద్యులు, టీచర్ల రూపంలో 1980ల నుంచే బేస్ ఏర్పరచుకున్నారు. ఆ స్థావరాలే ఇప్పటిదాకా ఉద్యమ నాయకత్వాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. ఒకానొక సమయంలో అసలీ దావానలాన్ని ఆపగలమా అనే సందేహం పాలకవర్గాల్లో కలిగింది. కానీ ఊహించని స్థాయిలో విరుచుకుపడిన టెక్నాలజీ కారణంగా, ఆత్మరక్షణ వ్యూహాలతో ఉద్యమ విస్తరణ వెనుకబడడంతో సాయుధ పోరాటం చివరికొక అనాథలా ముగియడం సామాజిక విషాదం.

భారతదేశంలో సాయుధ పోరాటాలు, మావోయిస్టు పార్టీ పాత్రలపై ఏదో ఒక రోజు సమగ్ర చరిత్ర లిఖితమవుతుంది. ఈ ఉద్యమం మిగిల్చిన నెత్తుటి మరకలు, త్యాగాలు, అరాచకాలు, అన్నివైపులా జరిగిన ప్రాణనష్టం, క్రమేపీ కుంచించుకుపోయిన మేధావి వర్గం పోషించిన పాత్ర, జరిగిన వాగ్వాదాలు, పంథాల మధ్య ఘర్షణలు ఎలాగూ అక్షరాలకెక్కుతాయి. అరవయ్యేళ్ల సాయుధ పోరాట ఆలోచనా స్రవంతిలో, కీలక సమయాల్లో జరిగిన నిర్ణయాల గురించి విపులంగా పరిశోధిస్తే, తప్పొప్పులను తూకం వేసుకోవడమే కాక, రాబోయే తరాల ఆలోచనలకు ఒక దిక్సూచి దొరుకుతుంది.

చైనాను మావో నడిపిన రోజుల్లో ముందడుగు (గ్రేట్ లీప్ ఫార్వర్డ్), సాంస్కృతిక విప్లవం పేరిట జరిగిన అరాచక ఆలోచనలు, సాయుధ పోరాటాలని అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యాలన్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో సాయుధ పోరాటానికి పునాది వేసి, రాళ్లు పేర్చింది అప్పటి 'గ్యాంగ్ ఆఫ్ ఫోర్.' అలా విదేశీ ఉత్ప్రేరకాల మూలాలున్నప్పటికీ, చారు మజుందార్, వెంపటాపు సత్యం, కొండపల్లి సీతారామయ్య లాంటి అతి సాధారణ వ్యక్తులు అన్ని లక్షల మందిని సాయుధ విప్లవం వైపు, అజ్ఞాత జీవితం వైపు, త్యాగాలు, మరణాల వైపు నడిపించగలిగారంటే, అప్పటి ప్రధాన రాజకీయ స్రవంతి, పాలనా యంత్రాంగం, ప్రజల సమస్యలు, ఆలోచనల పట్ల ఎంత గుడ్డితనంతో వ్యవహరించాయో అర్థమవుతుంది.

మావో బతికుండగానే నక్సల్బరీ వసంత గర్జన కలకత్తా వీధుల్లో శవమై తేలింది. శ్రీకాకుళ రైతాంగ పోరాటం అనుకోకుండా జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌తో నిశ్శబ్దమైపోయింది. చంద్ర పుల్లారెడ్డి మరణానంతరం కూడా పరిమిత హింసతో ఆ గ్రూపు కొనసాగింది. కానీ పోలీసులతో తలపడడానికి, కవ్వింపు చర్యలకు దూరంగా ఉంది. కానీ వీటన్నిటికీ నేపథ్యంలో కొండపల్లి మొదలెట్టిన పీపుల్స్‌వార్ గ్రూప్ మొదటి నుంచీ దూకుడుతనాన్నే ప్రదర్శించింది. మరి గతంలో వచ్చి పోయిన పాలపొంగుల్ని, వాస్తవ విప్లవ పరిస్థితుల్ని సరిగ్గానే అంచనా వేసిందా? 1976లో మావో మరణానంతరం గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌ని తరిమికొట్టి, డెంగ్ నాయకత్వంలో చైనా పూర్తిగా సంస్కరణవాదం వైపు మళ్లడాన్ని ఏ మాత్రం సరిగ్గా అర్థం చేసుకుంది? ఎమర్జెన్సీలో జరిగిన అణచివేతకు ప్రతీకారంగా యువ విప్లవకారులు అరాచక హత్యల వైపు మళ్లినప్పుడు మేధావి వర్గం ఏ మేరకు గైడ్ చేసింది? భారత రాజకీయాల్లో భార్గవ కమిషన్ల వాతావరణం శాశ్వతమనుకున్నారా?అతివాద, మితవాద వర్గాల ఘర్షణల్లో ప్రతిసారీ అతివాదులదే పైచేయి అయింది. అతివాదాన్ని సమర్థించే మేధావి వర్గ పరిమాణం కృశించిపోతుండగా, మితవాద మేధావులు క్రమేపీ విత్‌డ్రా అయిపోయారు. 1990 సోవియట్ యూనియన్ పతనం నుంచి నేర్చుకున్నదేమిటి? చరిత్ర గమనాన్ని గుర్తించారా? కొండపల్లిని బహిష్కరించడం, తర్వాత వరుసగా కర్నూలులో కన్నబీరన్, గుంటూరులో బాలగోపాల్ నిష్క్రమణ... సాయుధ పోరాటాన్ని ఏ దుస్సాహసాల వైపు నడిపించాయి?ఒక పక్క ఎన్నికలు బహిష్కరించమని పిలుపులిస్తూ, పోలింగ్ స్టేషన్ల మీద దాడులు చేస్తూ, బ్యాలెట్ బాక్సులు ధ్వంసం చేస్తూ, ఇంకో పక్క 1983, 85 ఎన్నికలలో ఎన్టీఆర్‌ను, 1989లో చెన్నారెడ్డిని, 1994లో మళ్లీ ఎన్టీఆర్‌ను సమర్థించి, 1999, 2004లో తెలుగుదేశానికి బద్ధ

## రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లు వారం రోజులుగా పనిచేయడం లేదు. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్‌ను క్లిక్ చేస్తే గేమింగ్ అప్లికేషన్‌కు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. వాటి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్‌ను ఐటీ బృందం సమీక్షిస్తోంది.

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి

మొదటి పేజీ తరువాయి

మచిలీపట్నం: తెలుగు చదువుకుంటేనే ఏపీ, తెలంగాణలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న 'కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు.

"ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే.. అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకుని పాలన చేశారు. మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ బోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి.. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి" అని వెంకయ్య నాయుడు అన్నారు.

## దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ:

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

" పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## 5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ పర్యటించి హమాలీలతో మాట్లాడారు. ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటికొచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవాలన్నారు. రూ.5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు. "రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం. ఆషాఢం సేల్ వంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామికవేత్తలు మోసపోవద్దు. రేవంత్‌రెడ్డి భూకుంభకోణంలో మీరు భాగం కావొద్దు. మా ప్రభుత్వం వచ్చాక ఆ భూములు వెనక్కి తీసుకుంటాం. రేవంత్‌రెడ్డి అవినీతి అనకొండ. దిల్లీకి మూటలు పంపేందుకు.. దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారు. ఎవరి ప్రయోజనాల కోసం భూములను ధారాదత్తం చేస్తున్నారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఒకే రకమైన కేసులో మళ్లీ కస్టడీ కోరతున్నారని, నిందితుడికి బెయిల్ రాకుండా పోలీసులు చూస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. తండేల్, కుబేర సినిమాల పైరసీ కేసులకు సంబంధించి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రేపటికి వాయిదా వేసింది. మరోవైపు రవి బెయిల్ పిటిషన్లపైనా వాదనలు ముగియడంతో తీర్పు రేపటికి వాయిదా పడింది.

## ఆదిలాబాద్‌కు వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల

ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు.

రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

## రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

మొదటి పేజీ తరువాయి



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన వేళ ఇరుదేశాల మధ్య పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

ఈ జలాంతర్గామి కోసం దాదాపు పదేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. కానీ, ధర విషయంలో ఇన్నాళ్లు సయోధ్య కుదరలేదు. పుతిన్ పర్యటన వేళ ఈ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. రెండేళ్లలో రష్యా దాన్ని భారత్‌కు అందించనున్నట్లు సమాచారం. ఇటీవల భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి మాట్లాడుతూ.. త్వరలో ఓ అటాక్ సబ్‌మెరైన్ సేవల్లోకి రానున్నట్లు తెలిపారు. నావికాదళంలో ఇప్పటికే ఉన్న రెండింటి కంటే అది పెద్దదని తెలిపారు. అంతకు మించి వివరాలేమీ వెల్లడించలేదు.

## ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

మొదటి పేజీ తరువాయి




దేశంలోని కీలకమైన విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతోంది. ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఈ సంస్థకు చెందిన దాదాపు 300కు పైగా విమానాలు రద్దు కావడం గమనార్హం .

పౌర విమానయాన మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం.. ఇండిగో రోజుకు మొత్తం 2,200 విమానాలను నడుపుతోంది. వీటిల్లో డిసెంబరు 2న కేవలం 35% మాత్రమే సరైన సమయానికి నడిచాయి. ఇక అదేరోజు ఇండిగో కంటే మెరుగ్గా ప్రభుత్వ అధీనంలోని అలయన్స్ ఎయిర్ సంస్థ విమానాలే 38% సరైన సమయానికి ప్రయాణించాయి. ఇటీవల ఇండిగోకు సంబంధించిన విమానాలు రద్దీ అవడం, లేదా ఆలస్యం కావడం ఎక్కువయ్యాయి. వీటిలో దిల్లీ- ముంబయి, దిల్లీ- బెంగళూరు, ముంబయి- బెంగళూరు వంటి కీలక మార్గాల్లో ప్రయాణించేవే ఎక్కువగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. చిన్నచిన్న సాంకేతిక సమస్యలు, ప్రతికూల వాతావరణం, విమానాశ్రయాల్లో రద్దీతో పాటు సిబ్బంది కొరత వల్ల ఇలా జరుగుతుందని విమానయాన సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

100కు పైగా ఇండిగో విమానాల రద్దు

బుధవారం దిల్లీ ఎయిర్‌పోర్టులోనే దేశీయ, అంతర్జాతీయంగా నడిచే 38 ఇండిగో విమానాలు రద్దయ్యాయని అధికారులు తెలిపారు. ముంబయి విమానాశ్రయంలో కూడా దాదాపు 33 విమానాలది ఇదే పరిస్థితి అని వెల్లడించారు. మొత్తంగా గత రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా 300కు పైగా విమానాలు రద్దయినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించనున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఇక, విమానాల ఆలస్యం నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఎయిర్ సేవా పోర్టర్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క రోజులోనే ఇండిగో సంస్థపై 100కు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలుస్తోంది. పైలట్ల కొరతే దీనికి ప్రధాన కారణమని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. కొనసాగుతున్న రద్దీలను పరిశీలిస్తున్నామని, సమస్యను పరిష్కరించేందుకు సంస్థతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. దీనిపై విచారణ జరుపుతామని వెల్లడించింది.

## 'అదనపు సిబ్బందిని తీసుకోండి'..

### బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ 'సుప్రీం' సూచన

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు."బీఎల్‌వోలు పనిభారం, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే.. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోవచ్చు. వారి పని గంటలు తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవడాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎస్ఐఆర్ విధుల నుంచి తమను మినహాయించాలని ఎవరైనా కోరితే.. అటువంటి కేసులను విడివిడిగా పరిశీలించి, వారి స్థానంలో మరొకరిని భర్తీ చేయొచ్చు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చు" అని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం 'ఎస్ఐఆర్' ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 5.32 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో బీఎల్‌వోలు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బూత్ స్థాయి అధికారులపై పని ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, అందుకే అనారోగ్యం బారినపడుతున్నారని ఆరోపిస్తున్నారు.

# అంటరానితనంపై అలుపెరుగని సమరం .అసలైన జాతీయవాది

**– అందరివాడు అంబేద్కరుడు**
**– డిసెంబర్ 6 అంబేద్కర్ వర్ధంతి**

**వేములవాడ, డిసెంబర్ 5, మేకార్తి ప్రతినిధి :**
భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుల జాబితాలో ముందుండే జాతీయ నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన 69 వ వర్ధంతి ని పురస్కరించుకొని అన్ని పార్టీలు అంబేద్కర్ తమ ప్రతినిధే అని చెప్పుకునేందుకు పోటీ పడతాయి. కానీ అంబేద్కర్ ఈ దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి.ఆయన ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరానికే కాక భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిదాయకం. అంబేద్కర్ ను ఏ ఒక్క కులానికో, మతానికో ఆపాదించలేము. ఆయన్ను కులాలకు మతాలకు పరిమితం చేయడం అంటే ఆ మహనీయుడిని తక్కువ చేసి చూడడమే అవుతుంది. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది. డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని నేత. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికి ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. కుల,మత రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరు ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో రామ్ జీ, బీమా భాయి దంపతులకు జన్మించారు. తండ్రి రామ్ జీ బ్రిటిష్ భారతీయ సైన్యంలో సుబేదార్ గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. మెహర్ కులానికి చెందిన ఆయన్ని అప్పట్లో పాఠశాల గది బయట కూర్చో పెట్టేవారు. ఇలా అగ్రకులాల వారి ఆధిపత్యపోరుని తట్టుకొని 1900 లో ప్రభుత్వ పాఠశాలలో చేరాడు. అక్కడ హేళనలు, అవమానాలపై తిరగబడ్డారు. ఈ వివక్షలాన్నింటిని ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాస్ అయ్యాడు. బి.ఏ ఉత్తీర్ణులైన అంబేద్కర్ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ తో పాటు ఎన్నో ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారు. ఎంఏ, పీహెచ్డీ,న్యాయ శాస్త్రంలో పి హెచ్ డి పూర్తి చేశారు. విదేశాలలో ఎకనామిక్స్ లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు. ఇండియాకు తిరిగి వచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టారు. ఇలాంటి సమస్యలను ఎదిరించాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించారు. తనలా



అంటరానితనాన్ని ఎవరు ఎదుర్కోకూడదని, చిన్నప్పటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు. తన వర్గంలోని ప్రజలకు అంబేద్కర్ చదువు చెప్పించి ప్రోత్సహించారు.'బహిష్కృత హితకారిణి' అనే సంస్థను స్థాపించారు. అంటరానితనంపై పోరాటం చేశారు. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, మనుధర్మాన్ని వ్యతిరేకించారు. 1927 లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి కొన్ని వేలమంది వచ్చారు. మహత్ చెరువులోని నీటిని తాగడానికి వారికి అనుమతి లేకపోగా... అంబేద్కర్ ఆ చెరువులోని నీటిని తాగారు. చరిత్రలో అదో సంచలనం. 1931 లో రౌండ్ టేబుల్ సన్నాహాలు సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలిశారు. తర్వాత స్వాతంత్ర భారతావానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను అప్పటి ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి ఆయనను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అనేక దేశాల రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారు. తరతరాలుగా బడుగు, బలహీన వర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్ వారి అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామికీకరణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన తర్వాత వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిపివేయడంతో 1951 లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత అంబేద్కర్ తన జీవితంలోని ముఖ్యాంశాలను తన ఆత్మకథ "వెయిటింగ్ ఫర్ ఏ వీసా" లో రాసుకున్నారు. అంబేద్కర్ తీవ్రమైన మధుమేహం వ్యాధితో బాధపడుతూ 1956లో డిసెంబర్ 6 న తన ఇంట్లోనే కన్నుమూశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి అంబేద్కర్ ఆశించిన ఫలాలను అణగారిన కులాలు అందుకోలేకపోతున్నాయి. వారిపై జరుగుతున్న అమానుష దాడులను రూపుమాపలేక పోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. దళితులపై, నిమ్న వర్గాలపై దాడులు జరిగినప్పుడు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడమే తప్ప రాజకీయ నాయకులకు వారి పట్ల నిజాయితీని కలిగి ఉండకపోవడం బాధాకరం. అంబేద్కర్ ఆశించిన జాతీయవాదం, సమగ్రత రాజకీయ పార్టీల్లో వెల్లివిరియాల్సిన అవసరం ఉంది. సువిశాల భారతావని కోసం పరితపించిన ఆ మహానుభావుడి ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి.

వికృర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

## ఎన్నికల నియమావళిపై కనగర్తిలో.... ఎస్.ఐ. అవగాహన

**కోనరావుపేట, డిసెంబర్ 05,మేకార్తి ప్రతినిధి :**



కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో... గురువారం నాడు కోనరావుపేట ఎస్.ఐ. కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల నియమావళి అమలులో ఉన్న తీరు, ఓటు హక్కు వినియోగం మరియు ఎన్నికల సమయంలో ప్రజలు ప్రవర్తించవలసిన తీరు గురించి ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి వివరించారు. ?ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు ఎవ్వరూ కూడా గొడవలు, పార్టీ తగాదాలలో పాల్గొని, ఇబ్బంది పడరాదని తెలిపారు. ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే, వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియపరచలని ఎస్.ఐ. సూచించారు.

## డిసెంబర్ 9 లోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి: యెల్ల పోశెట్టి డిమాండ్



**వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 05,మేకార్తి ప్రతినిధి :**
తెలంగాణ ఉద్యమకారులను, ఉద్యమ కళాకారులను గుర్తించి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి డిసెంబర్ 9వ తేదీలోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి డిమాండ్ చేశారు.గురువారం రోజున వేములవాడలోని డాక్టర్ సినారే కళామందిరం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఉద్యమకారుల,కళాకారుల పక్షాన ప్రజా ప్రభుత్వానికి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ, డిసెంబర్ 7, ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ ఆల్వాల్ చౌరస్తాలోని జయశంకర్ సార్ ప్రాంగణం నందు ఒకరోజు శాంతియుత దీక్ష కార్యక్రమం జరుగుతుందని యెల్ల పోశెట్టి ప్రకటించారు. ఉద్యమకారులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని,విజయవంతం చేయాలని ఆయన కోరారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో... జరిగిన శ్రీకాంత్ చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రలో పాల్గొని,విజయవంతం చేసిన వివిధ జిల్లాల ఉద్యమకారులకు, కళాకారులకు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు ధన్యవాదాలు తెలియజేశారు.

## మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో స్టేజి 2 అధికారులకు సహాయ అధికారులను నియమించాలి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



తెలంగాణ రాష్ట్రం లో రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మేజర్ గ్రామ పంచాయతీలలో మరియు సమస్యపూరితమైన గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి స్టేజి 2 అధికారులకు సహాయంగా మరొక అధికారిని నియమించాలని ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిదంగా దీర్ఘ కాలిగా రోగాలు, కాన్సర్, గుండె జబ్బులు, కిడ్నీ మొదలైనవి రిటైర్మెంట్ చంటి పిల్లలకు పాలు ఇస్తున్న ఉద్యోగ తల్లులకు,మరియు సంవత్సంర లోపు రిటైర్మెంట్ ఉన్నవారికి ఎన్నికల విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మరియు మునిపల్లి మండల కార్యదర్శి తలారి రవీందర్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 7,8,9 తేదీలలో జరిగే సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి .

**మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపు .**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు సిద్దిపేట జిల్లా రాష్ట్ర ఐదవ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున చేర్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం రవికుమార్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు 2025 డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరుగుతున్నవి ఈ సందర్భంగా మెదక్ పట్టణంలో 7వ తేదీన ప్రదర్శన– బహిరంగ సభను కార్మికుల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ కే హేమలత ఉమ్మడి రాష్ట్ర సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయి బాబు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో పోరాటాల రూపకల్పన కోసం భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారని అందుకు జరుగుతున్న ఈ మహాసభలు కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ ప్రశాంత్ యాదగిరి శేఖర్ కనకమ్మ పద్మ జ్యోతి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి జయంతి ఉచ్చావాలలో పాల్గొన్న, మంత్రి పొన్నం, విప్ ఆది...

**– మిడ్ మానేరు స్పీడ్ బోట్‌లో ప్రయాణించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 5, మేకార్తి ప్రతినిధి :**
మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బోయినపల్లి మండలం వరదవల్లి శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి వెళ్లేందుకు వీరు మిడ్ మానేరులో స్పీడ్ బోట్ లో ప్రయాణం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుంటున్నట్లు వెల్లడించారు.కేవలం దత్తాత్రేయ జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని నేతలు హామీ ఇచ్చారు. ప్రతిపాదనలు ఇరిగేషన్ శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజాహితం కోరేవారిని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లోనూ జరిగే విధంగా ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**– 1,00,000 (లక్ష రూపాయల)అందజేత.**
**– రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండలం కేంద్రానికి చెందిన వెలుగుల. శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు, ఈ ప్రమాదంలో శ్రీకాంత్ కుడి చెయ్యి తీవ్రగాయనికి గురైన సందర్భంలో ఆపరేషన్ నిమిత్తం పెద్దమొత్తంలో డబ్బులు అవసరం కాగా ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి. కిరణ్ కుమార్ గౌడ్ దృష్టి కి తీసుకొని వెళ్ళగా వారు వెంటనే స్పందించి మంత్రి పొన్నం. ప్రభాకర్ గౌడ్ కి తెలియజేయగా వారు స్పందించి ద్వారా 1,00,000 రూ (లక్ష రూపాయలు) మంజూరు చేయించారు. ఇట్టి మంజూరు పత్రాన్ని బాధితుడు వెలుగుల. శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ అభ్యర్థి గుండెపోటుతో ఆకస్మిక ..!

**వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 5, మేకార్తి ప్రతినిధి :**



వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చర్ల మురళి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. చింతల్ ఠాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తూ ఎంతో ఉత్సాహంగా గురువారం సైతం ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులకు ప్రజాసేవ చేసేందుకు గ్రామాభివృద్ధికి మెరుగైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న మురళి ఆకస్మిక మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# చదువుతోపాటు ఆటలోనూ రాణించాలి

- క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి
- ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు ప్రారంభం
- అలరించిన విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు

**మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 05 తంగళ్ళపల్లి, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**





విద్యార్థులు చదువుతోపాటు ఆటలోనూ రాణించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు 2025- 26 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరు కాగా, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్వాగతం పలికారు. ఆటల పోటీల జెండాను ఆవిష్కరించి, ప్రారంభించారు. విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని, ప్రతి రోజు గంట పాటు ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలు, యోగా సాధనతో శారీరక, మానసిక సమతుల్యత, అభివృద్ధి సాధ్యమని వివరించారు. తరగతి గది పుస్తకాలతోపాటు లైబ్రరీ లోని ఇష్టమైన పుస్తకాలు, దిన పత్రికలు చదవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. గత ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేయాలని సూచించారు. దీంతో వార్షిక, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులువు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషా ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు భార్యలతో నామినేషన్లు

- ఏ భార్యను సర్పంచ్ చెయ్యాలనే సందిగ్ధం లో భర్త

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సర్పంచ్ పదవికి నామినేషన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి.సిద్దిపేట జిల్లా అక్బర్పేట%–%భూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు.నవంబర్ నెల 30న తన మొదటి భార్యతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు వేయించారు.నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉంటే స్క్రూటినీలో ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో రెండో భార్యతో మరో నామినేషన్ వేయించారు.నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఈ ఇద్దరే పోటీలో ఉన్నారు.వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవంకానుంది.

# నాటు సారా పట్టివేత

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్**



సముద్ర లింగాపూర్ గ్రామంలోని మక్తా నాయక్ తండా కు చెందిన భూక్య బలరాం %ం/శీ% తార్య, వయసు 42, కులం ఎస్టి లంబాడ అను అతడు తన ఇంటి వద్ద ప్రభుత్వ నిషేధించిన నాటుసారా (గుడుంబా) తయారుచేస్తుండగా నమ్మకమైన సమాచారం మేరకు అతని ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా అతని వద్ద ప్రభుత్వం నిషేధించిన 5 లీటర్ల గుడుంబా దొరికినాది, వెంటనే గుడుంబాను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది అని %శ్రా%. అనిల్ కుమార్ ఎస్సై గంభీరావుపేట గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళా రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: ఎ.ఎస్.ఐ ప్రమీల

- వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయండి: బాలికలకు, మహిళలకు సూచన

**వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 05,మేకార్తి ప్రతినిధి :**




మహిళలు, యువతులు, బాలికల భద్రత, రక్షణే షీ టీమ్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని వేములవాడ ఎ.ఎస్.ఐ. ప్రమీల స్పష్టం చేశారు. అర్బన్ మండలం,అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.... శుక్రవారం నిర్వహించిన షీ టీమ్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ?మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీ టీమ్స్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు, ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి, ఫిర్యాదు చేస్తే,నిందితులపై చట్ట ప్రకారం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.?కళాశాలలు, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద, వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలపాలని ఆమె సూచించారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగంలో అత్యంత జాగ్రత్తలు వహించాలని డబ్ల్యూ.ఎస్.ఐ. ప్రమీల సూచించారు. వాటిలో ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ఇతరులు వీటిని దుర్వినియోగం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వేధింపులకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి, అందించాలని, ఫిర్యాదు చేసేవారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని డబ్ల్యూ.ఎస్.ఐ. ప్రమీల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, ఏ.ఆర్.ఎస్.ఐ. వీరయ్య, ఉపాధ్యాయులు ఎస్. దేవేందర్, ఎం. శంకర్, కామని రవీందర్, ఎన్. రమేష్, కానిస్టేబుల్‌లు శ్రీనివాస్, ప్రియాంక లు పాల్గొన్నారు.

# మత్తు బంధాలను చంపేస్తోన్న ముప్పు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 05**



అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు ప్రయోజకులైతే ఆ తల్లిదండ్రులకి ఎంత సంతోషం! చదువులో చురుకుగా ఉన్న పిల్లలని చూసి మురిసిపోని అమ్మానాన్న ఎవరైనా ఉంటారా! విద్యార్థులు ఉన్నత స్థానాలకి ఎగబాకితే ఆ ఉపాధ్యాయులకి ఎంత గర్వకారణం! కానీ ఇప్పుడు చాలా కుటుంబాల్లో ఆ సంతోషం ఆవిరైపోతోంది. తరగతి గదుల్లో విద్యార్థుల ప్రతిభ మసకబారుతోంది. వ్యసనానికి బానిసైన కొడుకు వికృత చేష్టలు చూసి ఓ అమ్మ భయపడుతోంది. జేబులో పెట్టిన డబ్బులు మాయం చేస్తున్నది కొడుకని తెలిసి ఆ తండ్రి గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు. అన్నని చూసి చెల్లి, తమ్ముడిని చూసి అక్క రాత్రుళ్లు ఒంటరిగా నిద్రపోలేకపోతున్నారు. భార్యభర్తలు జీవితంలో కలలు కన్న అందమైన ప్రపంచం ఉన్నట్లుండి అదృశ్యమవుతోంది. బంధాలను ఇంతలా బీటలు వారిస్తున్న ఈ మత్తు.. మనిషిని కాదు, అతని గుణాన్ని నిట్టనిలువునా చంపేస్తోంది. మనిషితో ఉన్న ప్రతి సంబంధాన్ని నాశనం చేస్తోంది. గంజాయి రూపంలో వికటాట్టహాసం చేస్తున్న ఈ వ్యసనానికి బలౌతున్న కుటుంబాలు ఎన్నో..

## ఒక కుటుంబం కరిగిపోయింది

మనోజ్ (పేరు మార్చాం) చదువులో చురుకైన విద్యార్థి. చెల్లి అంటే ఎంతో ప్రేమ. ఎప్పుడూ అమ్మతో పాటే ఉండేవాడు. కానీ కొన్ని రోజుల నుండి మనోజ్ ప్రవర్తన మారిపోయింది. 'ఒకసారి రుచి చూస్తే ఏమవుతుంది' అనుకుని సరదాగా మొదలుపెట్టిన గంజాయి వ్యసనం ఆ కుటుంబంలో పెద్ద కల్లోలం తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఆ కుటుంబంలో మునుపటి నవ్వులు లేవు. ఆటలు, సంతోషాలు లేవు. అంతా మౌనం.. మనోజ్ ఎవరితో మాట్లాడం లేదు. మౌనంగా తన గదిలో ఒంటరిగా గడుపుతున్నాడు. కొడుకులో వచ్చిన విపరీత ప్రవర్తన ఆ తల్లిదండ్రులకి కంటి నిండా నిద్రని దూరం చేసింది. బిడ్డ భవిష్యత్తు ఏమవుతోందని ఆ అమ్మానాన్న ఏడ్వని రోజు లేదు.

## పెద్ద కల.. ఛిద్రమైన జీవితం

అవినాష్.. (పేరు మార్చాం) విశాఖపట్నం వాసి. ఉన్నతస్థాయి ప్రభుత్వ అధికారుల గారాల కొడుకు. ప్రముఖ టెక్నాలజీ కాలేజీలో అడ్మిషన్ కోసం విశ్వప్రయత్నం చేశాడు. అయితే ఎలా? ఎప్పుడు? మొదలైందో తెలియదు కానీ అతను డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. ఈ వ్యసనం అవినాష్ లక్ష్యాన్ని నీరుగార్చింది. చదువులో ఏకాగ్రత తగ్గింది. దీంతో అమ్మానాన్న తమ పలుకుబడితో మేనేజ్‌మెంట్ కోటాలో సీటు సంపాదించారు. అయినా, వ్యసనం అవినాష్ చదువుని అర్ధాంతరంగా ముగించింది.

## ఉద్యోగం ఉన్నా కుటుంబం దూరం

తిరుపతికి చెందిన రాజేష్ (అసలు పేరు కాదు) విద్యార్థిగా ఉన్నప్పుడు వ్యసనపరుడు కాదు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నప్పుడు డ్రగ్స్‌కి అలవాటుపడ్డాడు. కోవిడ్ టైంలో ఇంటి వద్ద నుండే పనిచేసే వీలున్నా రాజేష్ ఇంటికి రావడానికి ఇష్టపడలేదు. అక్కడే 'రూమ్‌లో ఉండి పనిచేస్తా' అన్నాడు. అమ్మానాన్నకి ఏదో అనుమానం వచ్చింది. ఒకరోజు ఉన్నట్లుండి రాజేష్ ఉంటున్న ప్లాట్‌కి వెళ్లారు. అక్కడ రాజేష్, అతని స్నేహితులతో కలిసి డ్రగ్స్ సేవించి మత్తులో జోగుతున్నాడు. ఈ దృశ్యం అమ్మానాన్నకి తీరని వేదన మిగిల్చింది.

## తాడేపల్లి విషాదాలు..

గుంటూరు జిల్లా తాడేపల్లిలో అమ్మానాన్న, ఇద్దరు కొడుకులతో ఓ అందమైన కుటుంబం నివసిస్తోంది. కాలేజీకి వెళుతున్న పెద్ద కొడుక్కి గంజాయి అలవాటైంది. పిల్లాడిలో వస్తున్న విపరీత ప్రవర్తనకి కలత చెందిన తండ్రి అనారోగ్యానికి గురై మరణించాడు. అతడు కన్నుమూసిన కొన్ని నెలలకే కొడుకుని మార్చలేక తల్లి కూడా ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడం, అన్న మత్తు పదార్థాలకి బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవడంతో స్కూల్లో చదువుతున్న తమ్ముడు, నానమ్మ ఇంట్లో తలదాచుకున్నాడు. వ్యసనం ఆ కుటుంబం మొత్తాన్ని చిన్నాభిన్నం చేసింది.

తాడేపల్లిలోనే మరో రెండు కుటుంబాల్లో సమాజం సిగ్గుపడే సంఘటనలు జరిగాయి. తీరిక లేని పనితో ఉద్యోగాలు చేసుకుంటున్న తల్లిదండ్రులున్న ఆ కుటుంబాల్లో పిల్లలకి ఎప్పుడు? ఎలా అలవాటైందో తెలియదు డ్రగ్స్‌కి బానిసలయ్యారు. మత్తులో ఉన్న ఆ పిల్లలు వావి వరసలు మరిచిపోయి ప్రవర్తించారు. తోబుట్టువులు గర్భవతులయ్యేదాకా ఆ విపరీతం వెళ్లింది.

## దొంగతనాలతో మొదలు

వ్యసనం మొదట ఆ వ్యక్తిని, తరువాత అతని కుటుంబాన్ని, చివరికి సమాజాన్ని నాశనం చేస్తోంది. పై సంఘటనలు కేవలం ఆయా కుటుంబాల్లో జరిగిన కొన్ని ఘటనలు. బయటికి రానివి కోకొల్లలు.

డ్రగ్స్ కోసం నాన్న జేబులో డబ్బులు దొంగిలించడంతో మొదలయ్యే నేరం తరువాతి రోజుల్లో బైకులు, స్నేహితుల సెల్‌ఫోన్లు, అమ్మ నగలు, చెల్లి వస్తువులు మాయం చేసేంతవరకు వెళుతోంది. కొన్నిసార్లు దొంగతనాలు, దోపిడీల నుండి హత్యలు, అత్యాచారాలు చేసే తీవ్రరూపం దాల్చుతోంది. మత్తులో ఉండి తల్లిదండ్రులపై దాడి చేయడం, బంధువులతో, తోబుట్టువులతో అనుచితంగా ప్రవర్తించడం సాధారణంగా పరిగణించే స్థితికి సమాజం వచ్చేసింది. వ్యసనపరులైన విద్యార్థులతో టీచర్లు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కళ్ల ముందే ముక్కుపచ్చలారని పిల్లలు నాశనమైపోతుంటే ఆ ఉపాధ్యాయులు పడే బాధ వర్ణనాతీతం.

## గణాంకాలేం చెబుతున్నాయి?

విజయవాడ, కృష్ణలంక, తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో ఈ మధ్య నమోదవుతున్న నేరాల్లో నిందితులు చాలావరకూ మాదకద్రవ్యాలు వినియోగించేవారే అని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. వ్యసనం బారిన పడిన వారు ఎదుటివారికి హాని చేయడమే కాదు, తమని తాము హింసించుకోవడానికీ వెనుకాడడం లేదు. ఈమధ్యకాలంలో వరుసగా జరిగిన ఆత్మహత్యల కేసుల్లో డ్రగ్స్ వినియోగించే వారివే అధికంగా ఉన్నాయని రికార్డుల్లో ఉంది.

దేశంలో పట్టుబడుతున్న డ్రగ్స్ నిల్వల్లో అత్యధిక భాగం మన రాష్ట్రంలోనే నమోదవుతున్నాయి. అక్రమ రవాణానే కాదు వినియోగంలో కూడా ఆంధ్రప్రదేశ్ ముందుంది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, విఖాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాల పరిసర ప్రాంతాల్లో నమోదయ్యే నేరాల్లో డ్రగ్స్ కేసులే ఎక్కువ.

సులభంగా డబ్బులు సంపాదించవచ్చని యువత ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారు. మొదట విక్రయం, నెమ్మదిగా వినియోగం చేస్తున్నారు. ఫలితంగా నేరాలు పెరుగుతున్నాయి.డ్రగ్స్ ఒకరి జీవితాన్నే కాదు, అతని కుటుంబాన్ని, వారి ఆశలని నేలమట్టం చేస్తోంది. కూలిపోతున్న ఇంట్లో అమ్మానాన్న కన్నీళ్లు కారుస్తున్నారు. భయం గుప్పెట్లో తోబుట్టువులు కాలం వెల్లదీస్తున్నారు. భవిష్యత్తు తుడిచిపెట్టుకుపోతోంది. వ్యసనం తలుపుతట్టిన ఇంట్లో నవ్వులు మాయం అవుతున్నాయి. బంధాలు విరిగిపోతున్నాయి. ఇది మత్తు కాదు.. భవిష్యత్తు కలలని నాశనం చేస్తోన్న ఘోర ముప్పు.

# ప్రమాదంలో శ్రీశైలం డ్యామ్

**మేకార్తి దినపత్రిక,**



డ్యామ్ దిగువన ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన భారీ రంధ్రం ప్రమాదకరంగా మారిందని నిపుణుల కమిటీ ఆందోళన కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం డ్యామ్ వద్ద అండర్ వాటర్ పరిశీలనలు చేసి, ప్లంజ్ పూల్ వద్ద ఏర్పడిన రంధ్రం డ్యామ్ పునాదుల కంటే ఎక్కువ లోతుకు విస్తరించిందని తెలిపిన నిపుణుల కమిటీ ఈ రంధ్రం 35%–%45 మీటర్లు ఉందని, అప్రాన్ వద్ద మొదలయ్యి 150 మీటర్ల మేర, డ్యామ్ వైపు 14–15 మీటర్లు విస్తరించిందని నిపుణుల కమిటీ నివేదికలో వెల్లడి డ్యామ్ భద్రత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించిన నిపుణుల కమిటీ

# పోగొట్టుకున్న ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఈ సందర్భంగా సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ వికాస్ కుమార్, దాసరి కర్ణాకర్, అజారుద్దీన్, యాస్మిన్ పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు %×వీజు×% నంబర్ ను %జజు×=% పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది. ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %జజు×=% (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# సిద్దిపేట్ గంగ భవాని ఆలయ వార్షికోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- కెసిఆర్ ప్రభుత్వం లో కాళేశ్వరం నీళ్ళు.. ఉచిత చేప పిల్లలు
- బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో బంగారం లాంటి పంట పండింది..
- సిద్దిపేట ఫిష్ మార్కెట్ రాష్ట్రం లోనే ఆదర్శం గా నిర్మించాము..
- ఇతర రాష్ట్రాల నుండి సిద్దిపేట ఫిష్ మార్కెట్ ను చూసి నేర్చుకునేల చేసుకున్నాము..
- గంగా భవాని అమ్మవారి దయతో అందరికి అన్నింటా శుభం చేకూరాలి..
- సిద్దిపేట గంగా భవాని ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



ఐదేళ్లకోసారి వచ్చే గంగా భవాని దేవాలయ వార్షికోత్సవ చాలా ఘనంగా వేడుకగా నిర్వహిస్తున్న గంగాపుత్ర సంఘానికి శుభాకాంక్షలు.. గంగా భవాని దేవాలయాన్ని అద్భుతం గా అభివృద్ధి చేసుకున్నాం, పక్కన ఫంక్షన్ హాల్ అద్భుతం గా నిర్మించుకున్నామన్నారు.. సిద్దిపేట కోమటి చెరువు ను, సిద్దిపేట లో ఉండే అన్ని చెరువు లను అద్భుతం గా చేసుకున్నామని, కెసిఆర్ హయం లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు ఇచ్చామని, సిద్దిపేట చేపలు కలకత్తా వరకు వెళ్ళాయని చెప్పారు.. సిద్దిపేట ఫిష్ మార్కెట్ రాష్ట్రం లోనే ఆదర్శం గా నిర్మించుకున్నామని, ఈ ఫిష్ మార్కెట్ ను ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుండి వచ్చి చూసి నేర్చుకున్నారని అంత అద్భుతం గా నిర్మనించుకున్నామని చెప్పారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో బంగారం లాంటి చేపల పంట పండిందని గంగా పుత్రులు ఎంతో సంతోషం గా ఉన్నారన్నారు.. ఆగంగా భవాని అమ్మవారి దయతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు..

# అభివృద్ధికి మద్దతునివ్వండి

మేకార్తి దినపత్రిక,



గ్రామాభివృద్ధి, శుభ్రమైన పాలన మరియు ప్రజల సేవే ప్రధాన లక్ష్యం ప్రజా ఆశీర్వాదం కొరకు మీ ముందుకు వస్తున్న సదా మీ సేవలో మీ ఏళ్ళ బాల్ రెడ్డి ముస్తాబాద్

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

# బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద డబ్బుల బ్యాగును దొంగిలించిన నిందుతుడు అరెస్ట్, రిమాండ్

- నిందుతుని వద్ద 3,92,500/-రూపాయలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



నిందితుని వివరాలు:బండారి బాలరాజు తండ్రి: పర్శరాములు, వయస్సు:50 స!!లు, నివాసం: రుంద్రారం మండల్ వేములవాడ.ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ....వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ హైదరాబాదులోని హెూల్సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన 3,97,500/- రూ. నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్‌లో ఉంచుకొని డిసెంబర్ 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సులో ఎక్కారు. లాస్ట్ సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్దిసేపటికి ముందు సీటుకు మారి కూర్చొన్నారు.

అందాదా 12:15 గంటలకు తంగళ్ళపల్లి వద్దకు చేరుకునే సరికి వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవడంతో కండక్టర్‌ను విచారించగా, సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్టు చెప్పాగా, శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వేములవాడ నుండి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని %జజుఎ% ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుంద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజు గా గుర్తించి ఈరోజు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు తాను వేములవాడలోనే సిద్దిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్టు, పిర్యాది తన పక్కనే బ్యాగ్‌ను సీట్ కింద పెట్టినట్టు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్‌లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట్ టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపేట్ వద్ద దిగానని ఒప్పుకున్నాడు.పోలీసులు నిందితుడి వద్ద నుండి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది డీఎస్పీ తెలిపారు.బస్సులలో ప్రయాణించేటప్పుడు చుట్టూ ప్రక్కల ఉన్న వారిని గమనించి విలువైన వస్తువులు, నగలు మరియు డబ్బులు ఉన్న బ్యాగులను వారి యొక్క చేతిలోనే పట్టుకొని జాగ్రత్తగా ఉండాలని, ఇతరులు ఏమైనా తును బండారాలు గని వాటర్ గాని ఇస్తే తిసుకోకుడదని తెలిపినారు.చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రావికుమర్ లను డిఎస్పీ అభినందించారు.

# టీజేయు జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, టీజేయు జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి%-%బాలమణి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. దంపతులను ప్రత్యేకంగా కలిసి అభినందించిన ఆయన, జర్నలిజం వృత్తిలో కుటుంబ బలం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన బింగి స్వామి, జర్నలిస్టులు ప్రతిరోజూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని, అలాంటి సేవా వృత్తిలో ఉన్న వారికి కుటుంబ సభ్యుల అండ ఎంతో అవసరమని అన్నారు. మరాఠీ కృష్ణమూర్తి జర్నలిస్టు సమాజం కోసం కృషి చేస్తూ, నిబద్ధతతో పని చేస్తున్న నాయకుడని, జిల్లా జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని తెలిపారు.భవిష్యత్తులో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యం, ఆనందం దంపతులు పొందాలని ఆకాంక్షించిన బింగి స్వామి, జర్నలిస్టు కుటుంబాలు పరస్పరం అండగా ఉంటేనే సంఘం బలపడుతుందని పేర్కొన్నారు.దంపతులు తమపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు.

# .విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

రేపు అనగా శనివారం తేది 06-12-2025 ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 132/33 హబ్సిపూర్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ వర్క్స్ కారణంగా ఈ క్రింద తెలిపిన మండలాల/గ్రామాల గృహ మరియు వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది.

1)దుబ్బాక మున్సిపాలిటీ పరిధి మరియు దుబ్బాక మండలంలోని అన్ని గ్రామాలు.

2) అక్బర్ పేట్- భూంపల్లి మండలం లోని అన్ని గ్రామాలు.

3) మిరుదొడ్డి మండలంలోని ధర్మారం, కొండాపూర్, అందె మరియు కాసులాబాద్ గ్రామాలు.కాబట్టి విద్యుత్ వినియోదారులు, రైతులు విద్యుత్ సంస్థకు సహకరించగలరని మనవి ఇట్లు .గంగాధర్ ,సహాయక డివిజనల్ ఇంజనీర్ ,విద్యుత్ శాఖ, దుబ్బాక సబ్ డివిజన్.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకలు.

జన్మదినం సందర్భంగా విద్యార్థులతో సహపంక్తి భోజనం .
దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణి .
బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు బ్లడ్ డొనేషన్ క్యాంపు .



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ. మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులు , సంగారెడ్డి లోని వైకుంఠపురం ఆశ్రమం నుండి వచ్చిన వేద పఠన విద్యార్థులు వచ్చి ఆశీర్వచనాలు మంత్రికి అందించారు . ఉదయం నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహా అభిమానులు నివాసానికి తండోప తండాలుగా తరలివచ్చి వారి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిగా అభిమానులు తరలివచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ఓపికగా అభిమానులను కలిశారు . వారితో కలసి సంబరాలు జరుపుకున్నారు , కేకు లను కట్ చేసారు. తన నివాసానికి వచ్చిన వారితో కలసి తన సంతోషాన్ని పంచుకున్నారు . అనంతరం అందోల్ - జోగిపేట పట్టణం లో పర్యటించారు. తన పుట్టిన సందర్బంగా జోగిపేట లో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో , నర్సింగ్ విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు . విధ్యార్ధినిలతో కలసి భోజనం చేశారు . మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వయంగా విద్యార్థినులకు భోజనం వడ్డించారు. పర్యటనలో భాగంగా కార్యకర్తలు , అభిమానులు జోగిపేట లోని శ్రీరామ గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గోన్నారు . కార్యక్రమం లో భాగంగా బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను , బ్లడ్ డొనేషన్ క్యాంపు లను ప్రారంభించారు . అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణి చేసారు. తరలివచ్చిన వేలాది మంది అభిమానులు మంత్రి దామోదర్ రాజనర్సింహా ని గజమాలతో సత్కరించారు. భారీ ను తరలివచ్చిన అభిమానుల సమక్షం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా కట్ చేశారు . మంత్రి కి తరలివచ్చిన అభిమానులు ఒక్కొక్కరి కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమం లో నారాయణ డా . సంజీవ రెడ్డి , రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ ల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మెదక్ , సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి సుహాసిని రెడ్డి , అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నియోజక వర్గ ముఖ్య నాయకులు , అభిమానులు పాల్గోన్నారు

# ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ను ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గట్టుపల్ మండలం, తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఎన్నికల నియమావళిపై కనగర్తిలో.... ఎస్.ఐ. అవగాహన

కోనరావుపేట, డిసెంబర్ 05,మేకార్తి ప్రతినిధి :



కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో... గురువారం నాడు కోనరావుపేట ఎస్.ఐ. కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల నియమావళి అమలులో ఉన్న తీరు, ఓటు హక్కు వినియోగం మరియు ఎన్నికల సమయంలో ప్రజలు ప్రవర్తించవలసిన తీరు గురించి ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి వివరించారు. ?ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు ఎవ్వరూ కూడా గొడవలు, పార్టీ తగాదాలలో పాల్గొని, ఇబ్బంది పడరాదని తెలిపారు. ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే, వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియపరచలని ఎస్.ఐ. సూచించారు.

# డిసెంబర్ 9 లోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి: యెల్ల పోశెట్టి డిమాండ్

వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 05,మేకార్తి ప్రతినిధి :



తెలంగాణ ఉద్యమకారులను, ఉద్యమ కళాకారులను గుర్తించి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి డిసెంబర్ 9వ తేదీలోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి డిమాండ్ చేశారు.?గురువారం రోజున వేములవాడలోని డాక్టర్ సినారే కళామందిరం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఉద్యమకారుల,కళాకారుల పక్షాన ప్రజా ప్రభుత్వానికి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.?తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ, డిసెంబర్ 7, ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ ఆల్వాల్ చౌరస్తాలోని జయశంకర్ సార్ ప్రాంగణం నందు ఒకరోజు శాంతియుత దీక్ష కార్యక్రమం జరుగుతుందని యెల్ల పోశెట్టి ప్రకటించారు. ఉద్యమకారులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని,విజయవంతం చేయాలని ఆయన కోరారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో... జరిగిన శ్రీకాంత్ చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రలో పాల్గొని,విజయవంతం చేసిన వివిధ జిల్లాల ఉద్యమకారులకు, కళాకారులకు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు ధన్యవాదాలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

- మూడో ఫేజ్ నామినేషన్ కేంద్రాల పరిశీలన

వేములవాడ/ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ - 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిలువలు చూసి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

### నామినేషన్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట, హరిదాస్ నగర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరిశీలనలో వేములవాడ, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు విజయ ప్రకాశ్ రావు, సుజాత తదితరులు ఉన్నారు.

# బహిరంగ వినతి పత్రం

**– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి**
**– విషయం : నర్సంపేట పట్టణం నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజా వినతులు సమర్పణ...**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 05**
నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథకాల శంకుస్థాపన కొరకు నర్సంపేటకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కి స్వాగతం సుస్వాగతం నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున మా పట్టణ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సౌకర్యాల బలోపేతం కోసం కొన్ని అత్యవసర సమస్యలు మరియు అభివృద్ధి సూచనలను మీ దృష్టికి వినమ్రంగా సమర్పిస్తున్నాము. పట్టణ అభివృద్ధి అత్యవసర ప్రజా సమస్యలు మరియు వినతులు నర్సంపేట పట్టణ ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం పట్టణంలో ట్రాఫిక్ తీవ్రంగా పెరిగి పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారంగా ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయగలరు. పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరం. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో రైతుల అభ్యర్థన మేరకు మాదన్నపేట చెరువు నుండి వరంగల్ రోడ్డు వరకు మూడు కోట్లతో పంట కాలువల లైనింగ్ పనులు జరిగినాయి. ఆ పనులు తప్ప ఇప్పటివరకు పెద్ద కాలువ రైతులను పట్టించుకున్న నాధుడే లేడు. మాదన్నపేట పెద్దకాలువ సుందరీకరణ మరియు లైనింగ్ కాలువ ఇరువైపులా లైనింగ్ పనులు చేపట్టి సుందరీకరించాలి. పట్టణ మురికినీరు చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలి. చివరి ఆయకట్టు రైతులకు నీరు అందేలా కాలువను పునరుద్ధరించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) పూర్తి స్థాయి పూర్తి చేయడం అసంపూర్తిగా ఉన్న యు జి డి పనులను శాశ్వతంగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు రహదారి, కాలువ సమస్యలను తగ్గించాలి. మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ (గత ప్రభుత్వం మంజూరు 6కోట్లు) ఆమోదించబడిన నిధుల పనులు మధ్యలో ఆగిపోయాయి. వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలి. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న శివాలయ అభివృద్ధికి కూడా నిధులు కేటాయించాలి. ముఖ్య రహదారులు మరియు జంక్షన్ల అభివృద్ధి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రధాన కూడళ్లను పునర్వ్యవస్థీకరించాలి. వరంగల్ రోడ్డు నుండి మార్కెట్ యార్డ్ మీదుగా మహబూబాబాద్ హైవే రహదారి వరకు రోడ్డు అభివృద్ధి ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా శాశ్వత యు జి డి నిర్మాణం అత్యవసరం. పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం నర్సంపేట పట్టణం కోసం శాశ్వత తాగునీటి పథకం అమలు చేయాలి. 5 ఎకరాలలో పెద్ద పట్టణ పార్క్ నిర్మాణం పిల్లలు, మహిళలు, వృద్ధులు ఉపయోగించుకునే విధంగా వాకింగ్ ట్రాక్, ఆట స్థలాలు కలిగిన పెద్ద పార్క్ ఏర్పాటు చేయాలని వినతి. మాదన్నపేట చెరువు కట్టపై ప్రతి సంవత్సరం నిర్వహించి అయ్యప్ప స్వాముల పంబరట్టు శాశ్వత సౌకర్యాల ఏర్పాటు ప్రతి సంవత్సరం 15,000 మందికి పైగా పాల్గొనేందున:మెట్లు శాశ్వత స్టేజ్ తాగునీరు, లైట్లు,టాయిలెట్ వంటి సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేయాలి. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధి మినీ స్టేడియంగా అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి. పాకాల ఆడిటోరియం (గత ప్రభుత్వం మంజూరు 5 కోట్లు)చివరి దశలో నిధుల కొరతతో ఆగిపోయిన ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలి. జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో శాశ్వత వాకింగ్ ట్రాక్ పట్టణ ప్రజల వినియోగం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి. చెత్త సేకరణ వాహనాల పెంపు ప్రస్తుతం ఉన్న ట్రాక్టర్లు సరిపోవడం లేదు. కనీసం 10 అదనపు చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలి, మున్సిపాలిటీ సిబ్బందిని పెంచాలి. శాశ్వత డంపింగ్ యార్డ్ నిర్మాణం నర్సంపేట మున్సిపాలిటీకి శాశ్వతమైన, పర్యావరణ అనుకూల డంపింగ్ యార్డ్ ఏర్పాటు అత్యవసరం. పశువుల దవఖాన నుండి%-%పుట్టల పంపు వరకు మార్గానికి సీసీ రోడ్డు రైతులకు ప్రయోజనం కలిగే ఈ రహదారిని వెంటనే అభివృద్ధి చేయాలి. నెక్కొండ రోడ్ పెద్ద కాలువ మాదన్నపేట రోడ్డు పెద్ద కాలువ వరకు కట్టపై రోడ్డుఅనేక గ్రామాల ప్రజలకు రాకపోకలకు అత్యవసరం కావున వెంటనే నిర్మించాలి. నర్సంపేట ఆర్టీసీ డిపోలో పాత బస్సులతో ప్రయాణ సమయంలో బస్సులు రిపేర్ వచ్చి ఆగిపోవడంవలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు కావున అదనంగా 20 కొత్త బస్సుల కేటాయించాలి. సీనియర్ సిటిజన్ల వెల్ఫేర్ సెంటర్ (1ఎకరం)వృద్ధులకు శాశ్వత భవనం నిర్మించి వారానికి ఒక్కసారి వైద్య పరీక్షలు ఆరోగ్య సేవలు అందించాలి. పేదల కోసం 5 ఎకరాలలో భారీ కళ్యాణమండపం ప్రైవేట్ ఫంక్షన్ హాళ్ల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద కళ్యాణమండపం నిర్మించాలని వినతి. నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ఏర్పాటు చేయవలెనని వినతి నర్సంపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో చదువుకున్న నిరుద్యోగ యువతీ%-%యువకులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. వీరి ప్రతిభను పటిష్టపరచేందుకు, ఉద్యోగ అవకాశాలకు దారులు తెరవడానికి ప్రభుత్వం స్థాయిలో ప్రత్యేక శిక్షణ అవసరం ఉంది. అందువల్ల నర్సంపేట పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు ట్రైనింగ్ సెంటర్,ఉద్యోగ అవగాహన వర్క్‌షాప్‌లు, కంప్యూటర్, టెక్నికల్, ఇండస్ట్రీ–ఓరియెంటెడ్ ట్రైనింగులు ఎర్పాటు చేయవలసిందిగా వినమ్రంగా కోరుతున్నాము. ఈ సెంటర్ స్థాపనతో యువతలో నైపుణ్యాలు పెరిగి, స్థానికంగా మరియు రాష్ట్ర/జాతీయ స్థాయిలో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇది నర్సంపేట యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుంది. ఈ సమస్యలు నర్సంపేట ప్రజల దైనందిన జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తున్నాయి. మా పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కోసం పై ప్రజావినతులను మీ నాయకత్వంలో త్వరితగతిన అమలు చేస్తారని మా హృదయపూర్వక ఆశ. మీ చొరవతో నర్సంపేట పట్టణం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని సంపూర్ణ నమ్మకంతో కృతజ్ఞతలతో ( నాడెం శాంతి కుమార్) రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్,నర్సంపేట నియోజకవర్గం, వరంగల్ జిల్లా

# సీఎం శంకుస్థాపన చేసిన పనులు ఆరు నెలల్లో పూర్తి చేసే దమ్ముందా...?

**– హుస్నాబాద్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 05**
హుస్నాబాద్ లో సీఎం పర్యటనతో ఒరిగిందేమీ లేదు గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో 96% రిజర్వాయర్ ను పూర్తి చేసి అందులో 1 టి ఎం సి వరకు నీళ్లు నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టుని పూర్తి చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకున్న ఘనత కెసిఆర్ ది రిజర్వాయర్ కాలువల భూసేకరణ, నిర్మాణానికి సంబంధించి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 200 కోట్లు కేటాయించిన విషయం మర్చిపోవద్దు. కాలువలకు 437 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పుకోవడం తప్ప ఇప్పటివరకు కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేకపోయారు. రెండేళ్లలో మీరేం చేశారనేది ఆలోచించుకోండి పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికలకు ముందు పాదయాత్రలో భాగంగా గండిపల్లిని సందర్శించి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లు గడిచినా గండిపల్లి రిజర్వాయర్ ఊసు కూడా ఎత్తడం లేదు 2014 ముందు హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేది అనంతరం ఎలా మారింది అనేది ఇక్కడ ప్రజలందరికీ తెలుసు... ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదనడం సీఎం, మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగందే హుస్నాబాద్ పట్టణానికి పలుమార్లు జాతీయ అవార్డులు వచ్చాయా హుస్నాబాద్ నియోజకవర్గం లో చిన్న నీటి వనరులను అభివృద్ధి చేసిన ఘనత మాకే దక్కుతుంది మహాసముద్రం గండి, గాడుదులలొద్ది నిర్మాణం చేసింది మేమే... శనిగరం ప్రాజెక్టు, చెరువులు కుంటల మరమ్మత్తులు ఎవరు చేశారు చెప్పాలి. ఇది అభివృద్ధి కిందికి రాదా...కేవలం ఒక కళాశాలకు అనుమతులు తెచ్చి హుస్నాబాద్ కు ఎంతో చేశామని చెప్పడం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. కోట్ల రూపాయలు మంజూరు చేసామని చెప్పడం తప్ప పనులు పూర్తి చేసి చూపించిన దాఖలాలు ఎక్కడైనా కనిపించాయా. స్థానిక మంత్రిది మాటలు ఎక్కువ..! పనులు తక్కువ..!




అనే చందంగా ఉన్నది హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడంతో పాటు సాధ్యమైనంత అభివృద్ధి చేశాము తప్ప ఎన్నడు కూడా కమిషన్లకు కక్కుర్తి పడలేదు దమ్ముంటే ఆరు నెలల్లో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులన్నీ పూర్తి చేసి చూపించాలి అప్పుడు ప్రజలు నమ్ముతారు సభలు పెట్టి ఎన్ని ఊకదంపుడు ముచ్చట్లు చెప్పిన ఇక్కడి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు 6 గ్యారంటీలను అమలు చేయలేక 420 హామీలను నెరవేర్చలేక గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే ముఖ్యమంత్రి జిల్లా పర్యటన చేస్తూ బహిరంగ సభలు పెడుతున్నాడు సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్ప సీఎం బహిరంగ సభలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. కమిషన్ల కోసమే పక్కాగా ఉన్న దవాఖాన భవనాన్ని కూల్చివేశారు. చిత్తశుద్ధి ఉంటే కొత్త భవనాన్ని మరోచోట విశాలమైన స్థలంలో నిర్మించవచ్చు కదా తొమ్మిదిన్నర ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో రూ. 5649 కోట్ల అభివృద్ధి, రూ. 3427 కోట్ల సంక్షేమాన్ని అందించిన ఘనత మాదే గౌరవెల్లి భూనిర్వాసితులను రెచ్చగొట్టి ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇప్పిస్తామని చెప్పిన పొన్నం ప్రభాకర్ ఇప్పుడు కేవలం రూ.15 లక్షలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# దేవాలయ నిర్మాణం కొరకు 1 లక్ష 116 రూపాయల విరాళం అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 05**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం సాయి రామ దేవాలయంలో గురువారం నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. అనంతరం సాయిరామ దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీ లలితాంబికా దేవి సహిత శ్రీ రమా సత్యనారాయణ స్వామి దేవాలయ నిర్మాణంలో కొరకై 1 లక్షల 116 రూపాయలు విరాళంగా అందించారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ఈశ్వర చారి ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**– సాదారికత సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 05 ఎల్ రాజు**
42శాతం బిసి బిల్లు రిజర్వేషన్ కారకు ఈశ్వర చారి ఆత్యహత్యకు చేసుకున్నారు. వారి ఆత్మహత్యకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిసి సాదారికత సంఘం మండల అధ్యక్షులు గజ్జెల రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇకనైనా బిసి నాయకులు ప్రతి కుటుంబం నుండి ఉద్యమం కొరకు పోరాడాలని అన్నారు. రాబోయే బిసి యువతకు మొదటి మొట్ట వెసి 42% రిజర్వేషన్ వచ్చే వరకు బిసి నాయకులు అందరు పోరాడాలని అన్నారు.



# గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్ వేయడం జరిగింది.

**– భారతీయ జనతా పార్టీ**
**– గంభీరావుపేట మండల ఇన్చార్జి ఆడెపు రవీందర్ వార్డు సభ్యులు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్**





భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి కోడె స్వప్న రమేష్ గంభీరావుపేట సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగింది. మరియు వార్డు సభ్యులుగా బిజెపి బలపరిచిన అభ్యర్థులు శనిగరం సర్వోత్తమ్, మండల లక్ష్మణ్, టేకుమల్ల రాజు, పెండల బాలయ్య, పత్తి స్వామి,ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల ఇన్చార్జి ఆడెపు రవీందర్ మున్సిపల్ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ నాయకులు రాజిరెడ్డి, నాగరాజు గౌడ్,కృష్ణ కాంత్ యాదవ్, దేవేందర్ యాదవ్,నర్సింలు, రమేష్,నరేష్,నవీన్,మల్లు వారి శ్రీనివాస్ గౌడ్, నవీన్, ఎక్కల్ దేవి చంద్రం, లింగంపల్లి పరశురాములు గౌడ్, పరశురాములు యాదవ్, జంగం మహేష్, మల్లు గారి శ్రీనివాస్ గౌడ్, దుబాస్ రాజు, నాయకులు కార్యకర్తలుపాల్గొకార్యకర్తలున్నారు.

# గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ వేయడం జరిగింది.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 5 గంభీరావుపేట మండల రిపోర్టర్**

**గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మల గ్రామం, ముస్తఫా నగర్ నామినేషన్ వేయడం జరిగింది.**



భారతీయ జనతా పార్టీ నర్మల గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తొట్ల సుమలత మలేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు మండల అధ్యక్షుడు కోడె రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్,ఎల్లం, రాజు, పెద్ద మల్లయ్య,చిన్న మల్లయ్య,నర్సింలు, చంద్రం,లింగం,బాల్రాజ్,నవీ,న్,శివ కళ్యాణ్,ఎర్ర మల్లయ్య, శ్రీనివాస్, వంశీ,అనిల్, దేవేందర్ రాజు, స్వామి,రాజబోయిన మధు, మల్లేష్ బాబు,స్వచ్ఛనంగా అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# ఎవరా గూఢచారి?



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# విద్యార్థిగా సూర్య



తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో 'ఆకాశం నీ హద్దురా' వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా కనిపిస్తారని సమాచారం.

# ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయొలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# కేరళలో గుంటూరుకారం



మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com